- నీట్-యూజీ సిలబస్ తగ్గించిన ఎన్టీఏ
- ఎఫ్ఎంజీఈ హాజరుకు పదేండ్ల కాలపరిమితి
- ఖలిస్థాన్ ఉగ్రవాది పన్నూన్‌పై హత్యాయత్నం
- అమ్మకానికి మహారాష్ట్ర రైతుల అవయవాలు
- రాజస్థాన్‌లో కాంగ్రెస్ మిస్డ్‌కాల్ కుట్ర

-లోపలి పేజీలో..



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA



గురువారం THURSDAY 23.11.2023 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 16+4+16/12 Pages: 16+4+16/12 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 168 ‖ వెల (Price) రూ.6.50 | ఏకాదశి

గురువారం, సూర్యోదయం: 6-25, సూర్యాస్తమయం: 5-39. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం శరద్ రుతువు కార్తిక మాసం శుక్ల పక్షం తిథి: ఏకాదశి రాత్రి 9-01 వరకు. నక్షత్రం: ఉత్తరాభాద్ర సాయంత్రం 5-16 వరకు. వర్జ్యం: తెల్లవారుజామున 4-39 నుంచి మర్నాడు ఉదయం 6-09 వరకు. రాహుకాలం: పగలు 1-26 నుంచి పగలు 2-50 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-10 నుంచి ఉదయం 10-55 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 2-39 నుంచి పగలు 3-23 వరకు. అమృతకాలం: పగలు 12-44 నుంచి పగలు 2-14 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


నల్లగొండ: 20-11-23; బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ సభ ఫుల్



సరిగ్గా రెండు రోజుల క్రితం సోమవారం నల్లగొండలోని మర్రిగూడ బైపాస్ రోడ్డు వద్ద కేసీఆర్ నిర్వహించిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభకు కిక్కిరిసి హాజరైన జనం

నల్లగొండ: 22-11-23; కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే సభ నిల్



అదే నల్లగొండలోని అదే మర్రిగూడ బైపాస్ రోడ్డులో బుధవారం కాంగ్రెస్ నిర్వహించిన ఎన్నికల ప్రచారసభలో సాక్షాత్తు ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మాట్లాడుతున్న సమయంలో ఖాళీగా కనిపిస్తున్న సభాస్థలి

# కాంగ్రెస్ ఖేల్ ఖతం

.......దుక్నం బంద్

## కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఖర్గే సభలే సాక్ష్యం

## నల్లగొండలో మీటింగ్ నిండా ఖాళీ కుర్చీలే!

- ఏఐసీసీ చీఫ్ మాట్లాడుతుండగానే వెళ్లిపోయిన జనం
- జర కూర్చోండి బై అంటూ బతిమిలాడుకున్న కోమటిరెడ్డి
- ఆపబోయిన కార్యకర్తలు.. అయినా పట్టించుకోని ప్రజలు

అదే పట్టణం నల్లగొండ..
అదే గ్రౌండ్..మర్రిగూడ బైపాస్
అంతే ప్రాంగణం.. బారికేడ్లు, హెలిప్యాడ్ కూడా మార్చలేదు.
తేడా అల్లా కేవలం రెండు రోజుల వ్యవధి.
20 నవంబర్ 2023న అక్కడ సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ జరిగింది. దానికి జనం పోటెత్తారు. జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన ప్రజలతో సభా ప్రాంగణం కిక్కిరిసిపోయింది. అందులో పట్టక చాలామంది రోడ్లపైనే ఉండిపోయారు.

కేవలం 2 రోజుల తర్వాత బుధవారం అదే ప్రాంగణంలో కాంగ్రెస్ సభ నిర్వహించింది. పార్టీ గెలిస్తే తానే సీఎం అవుతానని గొప్పగా చెప్పుకొంటున్న, అత్యంత సీనియర్ నేతనని ఫోజులుగొడుతున్న కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పోటీ చేస్తున్న నియోజకవర్గమిది. సాక్షాత్తు అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మణిక్‌రావ్‌ఠాక్రే తదితర అతిరథ మహారథులు ఈ సభ కోసం ఏతెంచారు. దీనికి పట్టుమని పదివేల మంది ప్రజలు కూడా హాజరుకాలేదు. ఖర్గే ప్రసంగం ప్రారంభించేందుకు వస్తుండగా ఒక్కొక్కరుగా లేచి వెళ్లిపోయారు. 'పోకుర్రా భయ్.. పోకుర్రా భయ్' అని జనాలను కోమటిరెడ్డి పదే పదే బతిమిలాడుకున్నా, చివరికి రెండువేలమంది కూడా మిగల్లేదు. ఇక్కడే కాదు.. గద్వాల జిల్లా అయిజ మండల కేంద్రంలో నిర్వహించిన ఖర్గే సభలో కూడా ఖాళీ కుర్చీలే కనిపించాయి. అటు సిద్దిపేట జిల్లా సీఎం కేసీఆర్ నియోజకవర్గం గజ్వేల్‌లో పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సభ పెడితే వేదికముందు పట్టుమని రెండు వందలమంది కూడా కనిపించలేదు.

**కొసమెరుపు:** తెలంగాణ ఎన్నికల్లో అసలు పరిస్థితి ఇది. ఇదిట్లా ఉంటే సోషల్ మీడియా సర్వేల పేరుతో కాంగ్రెస్ ఏదో గాలివీస్తోందని.. వేవ్ పూస్తోందని.. తెలంగాణ ఓటర్ల చెవిలో పువ్వులు పెట్టడానికి ప్రయత్నిస్తున్నది. పైన పటారం.. లోన లొటారం. ఊపర్ షేర్వానీ.. అందర్ పరేషానీ.. పోలింగ్‌కు ఇంక వారం రోజులు ఉండంగనే కాంగ్రెస్ ఖేల్ ఖతం.. కేసీఆర్‌దే విజయపథం.

- నాయకులు, కార్యకర్తలే మిగలడంతో కోమటిరెడ్డికి షాక్
- నల్లగొండలోనే ఇట్లుంటే తెలంగాణవ్యాప్తంగా కాంగ్రెస్ పరిస్థితి అంతేనంటున్న విశ్లేషకులు
- అయిజలోనూ మల్లికార్జున ఖర్గే సభకు జనం దూరం
- గజ్వేల్‌లో టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి సభ కూడా తుస్సు

నల్లగొండ/అయిజరూరల్/, నవంబర్ 22 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)/అయిజ రూరల్: తెలంగాణను మొత్తం ఊపేస్తామని ఊదరగొడుతున్న కాంగ్రెస్ పార్టీది పైన పటారం.. లోన లొటారం అని తేలిపోయింది. హస్తం నేతలవి వట్టి గాలిమాటలేనని నల్లగొండ, అయిజలో బుధవారం నిర్వహించిన ఖర్గే సభలు, గజ్వేల్ రేవంత్ సభలతో తేటతెల్లమైంది. జనం లేక మొన్న కర్ణాటక సీఎం సిద్ధరామయ్య సభ వెలవెల పోగా.. నేడు సాక్షాత్తూ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సభలకు జనం రాకపోవడం.. వచ్చిన కొద్దిమందీ మధ్యలోనే జారుకోవడంతో ఆ పార్టీ ఖేల్ ఖతం అనే మాట వినిపిస్తున్నది. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తానే సీఎంనని చెప్పుకొంటున్న నల్లగొండ కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి.. సీఎం కేసీఆర్‌కు పోటాపోటీగా స్థానిక మర్రిగూడ బైపాస్‌రోడ్డులో ఏర్పాటు చేసిన సభలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో పాటు రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మణిక్‌రావ్‌ఠాక్రే, పీసీసీ మాజీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్‌రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఇంతమంది పెద్దలు పాల్గొన్న సభ అంటే పెద్దసంఖ్యలో జనం వస్తారని ఊహించిన › 7వ పేజీలో

**ఈటల మీటింగ్‌కు జనం దూరం..**
**బీజేపీ సభల్లోనూ ఖాళీ కుర్చీలే దర్శనం** › 7

22-11-23; గజ్వేల్‌లో పీసీసీ చీఫ్ రేవంత్ సభ దృశ్యమిది



సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో బుధవారం సాయంత్రం పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సభలో వేదికముందు పట్టుమని వందమంది కూడా లేని వైనం

22-11-23; గద్వాల జిల్లాలో అయిజలో ఏఐసీసీ చీఫ్ ఖర్గే సభ పరిస్థితి



గద్వాల జిల్లా అయిజ మండల కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన సభలో జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రసంగిస్తుండగా ఖాళీగా ఉన్న కుర్చీలు.. కాంగ్రెస్ గొప్పలు చెప్పుకుంటున్న కర్ణాటకకు అయిజ పక్కనే ఉన్నది. కర్ణాటకలో కాంగ్రెస్ పాలన ఎంత సొబుగుగా ఉన్నదో ఏ రోజుకారోజు గమనించే అయిజ ప్రజలు కాంగ్రెస్‌కు తగిన పాఠం చెప్పారు

ఇద్దరు సైనికాధికారులు,
**ఇద్దరు జవాన్ల వీరమరణం** › 12

మరో ఇద్దరికి తీవ్రగాయాలు
కశ్మీర్ రాజౌరీలో ఎన్‌కౌంటర్

**8 కోట్లు తీగలాగితే..**
**200 కోట్ల డొంక!** › 11

కాంగ్రెస్ నేత వివేక్ అక్రమాలు బట్టబయలు

నకిలీ సంస్థను స్థాపించి భారీగా మోసాలు: ఈడీ


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
| --- | --- | --- |
| ₹ 67 per dozen | 82 | 151 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 104 | 172 |

Conditions Apply.
Issued in the interest of consumers


# కాంగ్రెస్ భూ తంత్రం

## ధరణిపై కుతంత్రం

- ధరణిపై కాంగ్రెస్ దుష్ప్రచారం వెనుక పెను పన్నాగం
- విలువైన భూముల్ని బెంగళూరు ముఠాకు కట్టబెట్టే కుట్ర
- ధరణి పోర్టల్‌తో భూముల రికార్డులన్నీ సురక్షితం
- దోపిడీకి అడ్డుగా ఉన్నదనే ధరణిని ఎత్తేసేందుకు ప్లాన్
- పోర్టల్‌ను భూతంగా చూపెట్టేలా అభూత కల్పనలు
- తెలంగాణలో ఐరిస్ లేకుండా భూ బదలాయింపు సాధ్యమా?
- సోషల్ మీడియా యుగంలో గుంజుకుంటే ఊర్కుంటరా?
- గుంట కోసం పుర్రెలు పగిలే రోజుల్లో కబ్జాలు వీలవుతాయా?
- అయినా భూముల్ని కేసీఆర్ గుంజుకున్నారని గోబెల్స్ ప్రచారం
- మళ్లీ రాత పద్ధతితో దగుల్బాజీ దందాకు కాంగ్రెస్ ఎత్తుగడ

› 11





బుధవారం కొడంగల్‌లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డి

# భూముల దొంగ రేవంత్

- పెద్ద కబ్జాదారు.. అసలు కాంగ్రెస్ గెలిస్తే కదా.. రేవంతైనా, ఎవరైనా సీఎం అయ్యేది
- ఉద్యమంలో ఆంధ్రోళ్ల పంచన చేరిండు.. ఉద్యమకారులపైకే తుపాకీ ఎక్కుపెట్టిండు
- 50 లక్షలతో దొరికిపోయిన చోర్.. అది మెడల్ అంటడు.. చిప్పకూడు తిన్నా సిగ్గురాలేదు
- ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్లు అమ్ముకున్నడు.. కాంగ్రెసోళ్లే ఈ సంగతి చెప్పారు
- కొడంగల్‌ను ఆయన ఉద్ధరించిందేంది ఇక్కడ చాలదని కామారెడ్డికి వస్తడట!
- అక్కడ అంగీ ఊడేదాక తరిమి కొడుతున్నరు.. కొడంగల్‌లో లాగు ఊడగొట్టండి
- ఇలాంటి వాళ్లను రాజకీయాల నుంచి తరిమేయాలి.. కొడంగల్ సభలో కేసీఆర్ గర్జన

› 2